

# నాకూ కావాలి

దాసరి శిరీష

‘ఆడదానికైనా, మగవాడికైనా ఎవరి ప్రపంచం వాళ్ళ కుండాలి. ఎవరి కిష్టమైన వ్యాపకాలు వాళ్ళ కుండాలి. భర్తా - ఇల్లూ - పిల్లలూ ఇదే ప్రపంచం అనుకుంటూ సెంటిమెంటల్‌గా తయారవడం ఎంతో అవివేకం...’ - సునీత ఎందు కిలా వాదిస్తోంది.

చేతిలో పాటల పుస్తకంతో అసహనంగా అటూ ఇటూ తిరుగుతున్నాడు రమేష్. ఆర్కెస్ట్రా అంతా సిద్ధంగానే ఉంది. విసుగ్గా వాచీ చూసుకున్నాడు.

"ఈ పెళ్ళయిన వాళ్ళతో ఇదే చిక్కు గురూ. కళ మీద ఆశ చావదు. రిస్క్ తీసుకోలేరు. అన్నీ తెముల్చుకొచ్చేసరికి పుణ్యకాలం కాస్తా దాటిపోతుంది" కృష్ణ వక్కపొడి అందరికీ అందిస్తూ అన్నాడు.

"మనమంతా పెళ్లయిన వాళ్ళం కాదా?" చిరాగ్గా అన్నాడు తబలిస్ట్ మూర్తి.

"మన సంగతి వేరు"

"అంటే?"

"లేడీస్‌కుండే బాధ్యతలూ.. బరువులూ.." ఇంకేదో అనబోయి రమేష్ మూడీగా చూడడం గమనించి కృష్ణ ఆగాడు. రమేష్ మొహం చాలా అలసటగా ఉంది. ఎపుడూ ఏదో సాధించాలనే తాపత్రయం, తహతహ ఆ కళ్ళల్లో ఆరాటంగా కదుల్తూ ఉంటాయి. మళ్ళీ ఆ చూపుల్లోనే ఏదో నిరాశ, అస్తిమితం జత కలుస్తుంటాయి.

"వీళ్ళున్నారుగా గురూ! లాగించేద్దాం" అన్నాడు. పద్మ, రమలని చూపిస్తూ.

రమేష్ మొహమాటంగా కణతలు రుద్దుకున్నాడు. మూర్తి, కృష్ణ అతనివైపు సానుభూతిగా చూశారు. ఇహ తప్పలేదు. బలవంతంగా మూడ్ తెచ్చుకున్నాడు. నీరసంగా స్వరం చెప్పాడు. ఉన్న నలుగురూ ఉత్సాహంగా అందుకున్నారు అందులో ఒకరికి శృతిపోయింది.

రమేష్‌కి రిహార్సల్ జరపలేననిపించింది. అసలు కొత్త పాటలు నేర్చే ముందు ప్రారంభంలో తనారాధించే ఆ మాధుర్యపు ధ్వని వినిపించకపోతే చాలా డల్‌గా అనిపిస్తుంది. ఆ గొంతులో శ్రావ్యత, భావుకత తనని కట్టి పడేస్తాయి. ఆమె ఆలాపనలో సంస్కారపు జిలుగు తనని పులకింపచేసి కొత్త ఊపిరి పోస్తూ మరిన్ని కొత్త కొత్త బాణీలు, ప్రయోగాలు చేయిస్తుంటుంది. అలా అలవాటుపడ్డ తను ఇంత పేలవంగా నేర్పలేడు. ఏదో అనబోయి గుమ్మంవైపు చూశాడు. వెంటనే కళ్ళు మెరిశాయి. ఒక్కసారిగా మూడ్‌లోకి వచ్చేశాడు. ఆ తర్వాత నిరాటంకంగా సాగిపోయింది ఆ సాధన.

ఎనిమిది దాటాక ఒక్కొక్కరే బయల్దేరడానికి రెడీ అయ్యారు. వెహికల్స్ ఉన్న వాళ్ళు అదే రూట్ వాళ్ళని డ్రాప్ చేయడానికి సిద్ధమయ్యారు. చివరకి మంజుల మాత్రం మిగిలిపోయింది.

"ఎలా వెడతారు?" ఆమె సందేహంగా నిలబడడంతో రమేష్ అడిగాడు.

"నన్ను... కొంచెం లకిడీకాపూల్ బస్‌స్టాపు దగ్గర.... డ్రాప్ చేస్తే".. మొహమాటంగా నవ్వింది.

"విత్ ప్లెజర్ ఒక్క పది నిమిషాలు వెయిట్ చేయండి. కృష్ణ ఎందుకో కిందకి వెళ్ళాడు. రాగానే వెళ్ళిపోదాం." మృదువుగా అన్నాడు. 'రండి' అంటూ బాల్కనీలోకి దారి తీశాడు.

దీపాలతో సింగారించుకున్న నగరం శోభాయమానంగా ఉంది. జన సాంద్రతతో, ట్రాఫిక్‌తో భరించలేనంత సందడిగా



కొన్ని ఆసుపత్రులలో స్త్రీ ప్రసవించిన తర్వాత తల్లీ, బిడ్డలను వేరు చేసి ఉంచుతూ ఉంటారు. కానీ ఇది సరైన విధానం కాదు. బిడ్డకు తల్లి పాలు ఎంత అవసరమో, తల్లి ఒడి కూడా అంతే అవసరం. తల్లి కడుపులో తొమ్మిది నెలలు పెరిగిన బిడ్డకు తన తల్లి ఎవరో గ్రహించే శక్తి ఉంటుంది. అందువల్లనే తల్లి స్పర్శ తగలగానే బిడ్డ ఏడుపు మానుతుంది. అలాగే బిడ్డ ఆకలిని, బాధను గ్రహించే శక్తి తల్లికి ఉంటుంది.

తల్లి పాలు బిడ్డకు అత్యంత బలవర్ధకమైన ఆహారం అని చెప్తున్న వైద్య శాస్త్రం తల్లి ఒడి కూడా బిడ్డకు చాలా ముఖ్యం అని ఒప్పుకుంది. తల్లికి జబ్బుగా ఉంటే తప్ప తల్లీ బిడ్డలను వేరుచేయకండి.

సుధ

తయారయింది. దూరంగా హిల్స్ మీద కట్టడాలనీ, వెలుతుర్నీ పరీక్షగా చూస్తూ ప్రశాంతంగా "మంజులా!" అన్నాడు.

"చెప్పండి"

"చాలా రోజుల్నుంచీ గమనిస్తున్నా. మీరు రిహార్సల్స్‌కి బలవంతంగా అటెండవుతున్నారు"

"నిజమే"

"కారణం?"

విచారంగా నవ్వింది. రమేష్ ఆమె వైపు ఆర్ద్రంగా చూశాడు. మంజుల వెంటనే సమాధానం చెప్పలేదు. అతను ఈ విషయం గురించి మరీ పర్టిక్యులర్‌గా ఉన్నాడు అనుకున్నాక చెప్పింది "కేవలం నా పాటలు విని ఇష్టపడి పెళ్ళి చేసుకున్న రమణ పిల్లలు పుట్టాక చాలా మారిపోయాడు. ఇలా రిహార్సల్స్ పేరుతో నేను బయటకు రావడం అతనికి కష్టంగా అనిపిస్తోంది. వారానికొకసారి ఓ మూడు గంటల సేపు పిల్లల్ని చూసుకోవడానికి కోపంగా ఎగురుతున్నాడు.

రమేష్ కళ్ళ ముందు మంజుల మీద మండి పడుతున్న రమణ రూపం... చెమ్మగిల్లిన కళ్ళతో నిలబడ్డ మంజుల కదిలారు. ఆ ఊహా దృశ్యం అతని మనస్సుని కలుక్కుమనిపించింది. ఎంతో సమర్థత, తెలివితేటలు కళలు ఉన్న స్త్రీలంతా ఇలా సంసారపు రొచ్చులో పురుషాధిక్యతలో తమ సహజత్వాన్ని కోల్పోయి కేవలం గృహిణులుగా మాత్రమే స్థిరపడిపోతున్నారు.

ఒక ఆర్టిస్ట్ ఆవేదన ఇంకో ఆర్టిస్ట్‌కి మాత్రమే అర్థమవుతుంది. కోయిల్లా పాడే మంజుల... కేవలం పాటల్లోనే జీవించగలిగి తాదాత్మ్యం చెందే మంజులని అంట్ల గిన్నెల్లో... పిల్లల చాకిరీలో, భర్త చీవాట్ల మధ్య ఊహించడం కష్టంగా ఉంది. అయినా తప్పదు. ఆ చేదునిజాలే సాదృశ్యాలవుతున్నాయి కళాకారులకు.

"కేవలం నా వల్ల మీ అందరి టైమ్"....పశ్చాత్తాపంగా చూసింది.

"నేనో నేనాలోచించేది అదిగాదు" నిట్టూర్చి ఆదరంగా నవ్వాడు. "అసలు మీ గొంతు.... ఆ లాలిత్యం...పొగడి మిమ్మల్ని బాధించను. మనం మరీ ప్రొఫెషనల్స్ కాము. రేడియో, లేదా టీ.వీ. అప్పుడప్పుడు మరీ ముఖ్యమనిపించే ప్రోగ్రామ్స్‌లో అంతే గదా?... ఈ వేగపు రాపిడిలో కళను కాపాడుకుంటూ రావడం ఎంత కష్టమో నాకు తెల్సు. ఇంతెందుకు నేను ఇంటినీ, పిల్లలను పట్టించుకోవడం లేదని నా భార్య ఎప్పుడూ దెబ్బలాడుతూనే ఉంటుంది. ఏనాడూ రిహార్సల్‌కి చిరునవ్వుతో సాగనంపదు. దొంగలా ఏదో తప్పు చేసినవాడిలా నేనే అదరాబాదరా బయటికి వస్తుంటాను..." బాధగా అన్నాడు.

"ఎంతయినా మీరు మగవాళ్ళు. ఎలాగైనా నిభాయించగలరు"

"లేదు లేదు మంజులా. ఆర్టిస్టిక్ ఫీలింగ్స్‌కి సెక్స్ డిఫరెన్స్ లేదు. ఇప్పుడిలా గొడవ పెడుతున్న మీ వారు రేపు భవిష్యత్‌లో అసలు పాడడానికే వీల్లేదని శాసించినా శాసిస్తారు."

"మరీఅంత ఘోరం కాదనుకోండి గాని. అసలిందులో ఎవర్ని తప్పుబట్టాలో తెలియకుండా ఉంది. కేవలం ఆర్టిస్ట్‌గానే రాణించాలనుకునే వ్యక్తులు పెళ్ళి పిల్లలూ అనే జంజాటంలో ఇరుక్కోగూడదు. అప్పుడే పూర్తిగా అంకితమవగలరు" నిట్టూర్చింది.

"అఫ్‌కోర్స్. అయినా మనకి మనస్సాక్షి ఉండడం వలనే ఎవరికీ అన్యాయం జరగ్గూడదని ఈ ఒడిదుడుకుల మధ్య ఎదురు దెబ్బలు తింటూనే ఈ కళను బ్రతికించుకుంటున్నాం. ఒక్కోసారి మంజులా !.... నేనూ ఈ టెన్షన్ భరించలేక ఈ మ్యూజిక్ కంపోజింగ్‌ను.... ఈ సర్కిల్‌ను వదిలేసి మంచి భర్తగా, ఐడియల్ ఫాదర్‌గా ఉందామనుకుంటా. ప్రయత్నించా. ఊహూ... కేవలం సంగీత ప్రపంచంలోనే నేను రమేష్‌గా మాత్రం బ్రతగ్గలుగుతా. మిగిలిందంతా కేవలం డ్యూటీ చేస్తున్నట్టుంటుంది. పాడకపోతే, కొత్త ట్యూన్స్ కట్టలేకపోతే ఒడ్డున పడ్డ చేపలా..." ఉద్రేకంగా చెప్పుకుపోయాడు.

ఆ మాటల్లో ఆవేశం, కళ పట్ల తపన ఆమె హృదయంలో ఎక్కడో సున్నితంగా తాకాయి. చెమర్చిన కళ్లతో ప్రశాంతంగా చూసింది.

ఇంతలో కృష్ణ వచ్చాడు. అన్నీ సర్ది తాళం వేసి ముగ్గురూ కిందికి దిగారు. మంజుల వద్దు వద్దంటున్నా లేటయిందని మంజుల ఇంటి వరకు దిగబెట్టి మళ్ళీ వెనక్కు తిరిగి తన

ఏరియాకి వచ్చాడు. స్కూటర్ పార్క్ చేసి భయం భయంగా కాలింగ్ బెల్ నొక్కాడు.

"అప్పుడే నిద్రా?" పలకరింపుగా నవ్వాడు.

"టయిమ్ పది దాటింది."

"అవుననుకో భోజనం చేశావా!" లుంగీ కట్టుకుంటూ అన్నాడు.

"రేపు లేవాలంటే ఈ రోజు తినాలి. నిద్ర పోవడానికి ప్రయత్నించాలి."

"అబ్బబ్బా సునీతా? ఎందుకా నిష్ఠూరాలు?"

"మరింకేమిటి? ఎందుకీ దొంగ పరామర్శలు? అసలు రాత్రి పదికి ముందు ఎప్పుడయినా వచ్చారా? పాటలతో బ్రతికేవాళ్ళకు భార్యా పిల్లలెందుకు? సంసారమెందుకు?"

"నిజమే ఏంచేద్దాం మరి? పరిస్థితి చేయిదాటింది" భోజనం వడ్డించుకుంటూ కులాసాగ అన్నాడు. అలా భోజనం చేస్తున్న భర్తతో వాదన పెంచాలనిపించడం లేదు. కాని కుటుంబభారాన్ని తన మీదకి వదిలేసి కళ పేరుతో బయట ప్రపంచంలో తిరుగుతూ రిలాక్సయ్యే భర్త మీద అంచెలంచెలుగా కోపం పెరిగిపోతోంది. పొద్దుబోయి వస్తాడు. పొద్దున్నే తనలాగా ఆదరాబాదరా లేచి పిల్లల్ని తయారు చేసి పంపాలి. వంట చేయాలీ అనే భయం, బాధ్యత అతనికి లేవు. ఏడింటి వరకూ హాయిగా పడుకుని "నాన్నా స్కూలుకు టయిమయిందా!" అంటూ సిగరెట్ కాల్చుకుంటూ పిల్లల్ని పలకరిస్తాడు.

"రమేష్ ఇది న్యాయం కాదు" నిద్రమత్తు ఎగిరిపోగా ఆవేశంగా అంది.

"ఏం చేశాను సునీతా?"

"నీకర్థం గాదు ఎన్నిసార్లు చెప్పినా అర్థం గాదు." సునీత గొణుక్కుంది. తొమ్మిదయేసరికల్లా ఆఫీసుకి రడీ అయిపోవాలి తనూ అతనితో పాటు. ఏదో చిన్న చిన్న సహాయాలు చేస్తాడు గాని రోజు మొత్తంలో అధికమైన పత్తిడికీ, రాపిడికీ గురవుతూ తను మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం కోల్పోతోంది. ఒక మెషీన్‌లా తప్ప మనిషిలా బ్రతికి చాలా కాలమయింది. సునీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అసలు తోడు నీడ అంటే అర్థాలే మారిపోయాయి.

"అసలు నీకు మనస్సాక్షి లేదు. చాలా మారిపోయావ్" వణుకుతున్న కంఠంతో అంది.

ఏదో నర్ధి చెప్పాలనుకున్న రమేష్ ఆమె చాలా ఆవేశంగా ఉందని గ్రహించి అడ్డం తిరిగాడు. "నేనేం చెయ్యలేను సునీతా సారీ. ఉద్యోగమయినా మానతా గాని, పాటలు మానలేను. నువ్వెంతయినా తిట్టుకో"

అతనితో మాటాడడం అవసరమనిపించింది. అతను ఆర్టిస్టయినా అవకాశవాదే. ఆ మాత్రం అవకాశవాదం లేకపోతే .ఆర్టిస్ట్‌గా రాణించలేడేమో? పాపం పళ్ళు పటపట కొరుకుతూ అతికష్టం మీద తన వాగ్ధాటిని అపుతూ పిల్లల పక్కనే పడుకుని దుప్పటి కప్పుకుంది.

ప్రేమ, శాంతం... ఇవన్నీ సునీత మర్చిపోయి చాలా కాలమయింది. అవకాశమిస్తే చాలు కయ్యానికి కాలు దువ్వడానికి సిద్ధం, హాల్లో మడతమంచం వాల్చుకుని పక్కేసుకుంటూ అసలందరి భర్తల్లా నోరమూయించకపోవడం వల్లే ఆమెకంత నోరు పెరిగింది అనుకుంటూ మంచం మీద వాలాడు.

ఒక నెల రోజులు ఎటువంటి మార్పూ లేకుండా సాధారణంగా గడిచిపోయాయి. దంపతుల మధ్య మాటలు తగ్గిపోయాయి. తనకీ కుటుంబానికీ రోజు రోజుకీ పెరుగుతున్న గ్యాప్‌ని గమనిస్తున్న రమేష్ తనకి గల ముఖ్యమైన ప్రోగ్రాంస్ అన్నీ త్వర త్వరగా ముగించేసుకుని కనీసం ఒక్క నెల రోజుల పాటు ఇంకేమీ పెట్టుకోకూడదనే నిశ్చయానికి వచ్చాడు. అలా అనుకున్నాక అతని మనస్సులో అపరాధ భావం తగ్గింది. దూది పింజకన్నా తేలిగ్గా ఉల్లాసంగా తయారయింది.

హుషారుగా ఇంటికి చేరిన రమేష్‌ను తాళం కప్ప వేలాడుతూ వెక్కిరించింది.

అటూ ఇటూ దిక్కులు చూస్తుండగా పిల్లలు పక్కింట్లోంచి వచ్చి తాళం చెవిచ్చారు.

"అమ్మేదిరా?"

"బయటకెళ్ళింది" పాప అంది.

లోపల ఇల్లంతా చిందరవందరగా ఉంది. ఆ దృశ్యం చూడలేను అనుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు. పిల్లల టిఫిన్ ప్లేట్స్, పుస్తకాలు బట్టలూ అన్నీ హాల్లో ఉన్నాయి. "పని మనిషి గూడా రాలేదు" బాబు కిరణ్ ఏదో సర్దడానికి ప్రయత్నిస్తూ తండ్రితో అన్నాడు.

"అమ్మసలు ఆఫీసునుంచి ఇంటికొచ్చిందా?"

"వచ్చింది నాన్నా! వచ్చి మాకు టిఫిన్ పెట్టేసి హార్లిక్స్ ఇచ్చి వెంటనే వెళ్ళిపోయింది." పాప పుస్తకాల బ్యాగ్ ముందేసుకుని కూచుంది.

పదేళ్ళు కూడా నిండని ఇంత చిన్న పిల్లల్ని పక్కింట్లో వదిలి వెళ్ళడానికి ఎలా మనసొప్పిందో! స్టౌ పక్కనే పాలు కాచిన గిన్నె స్పూను, గ్లాసులూ ఉన్నాయి. అవన్నీ సునీత నిర్లక్ష్యానికి చిహ్నాలుగా అనిపిస్తూ రమేష్ కోపాన్ని పెంచాయి. తోముదామా అనుకున్నాడు గాని వద్దులే పిల్లల దగ్గర కూచుని హోంవర్క్ చేయించుదాం అనుకుంటూ వచ్చాడు. పిల్లలు టి.వి. ఆన్ చేసి వికసించిన మొహాలతో స్క్రీన్‌వైపు చూస్తున్నారు. ఇద్దరి ముందూ నోట్సులు తెరిచి ఉన్నాయి. చేతుల్లో పెన్నులున్నాయి.

వాళ్ళానందాన్ని పాడు చేయడం ఇష్టం లేకపోయింది రమేష్‌కు. తనూ వాళ్ళతో కలిసి టి.వి. చూసి ఆనందించాడు. వార్తలు కూడా అయిపోయాయి. సునీత ఇంకా రాలేదు. పిల్లలు ఆకలితో ఉంటారన్న జ్ఞానం కూడా లేదా? తను పెందలాడే వస్తాడని గూడా ఆమెకి తెలియదు గదా? ఎలా వెళ్ళిపోగలిగిందీ పిల్లల్ని వదిలి? అతనికి భార్యమీద కోపం పిల్లల మీద వాత్సల్యం పెల్లుబికాయి. వాళ్ళని తీసుకుని హోటల్ కెళ్ళాడు. పిల్లలు పరమానందంగా తిన్నారు. వాళ్ళకి తండ్రి మీద ప్రేమాభిమానాలు ఒక్కసారిగా పెరిగాయి. చిలకల్లా కబుర్లు మొదలెట్టారు.

"నాన్నా రోజూ సాయంత్రం హోటల్‌కి వద్దామా?" తండ్రితో స్కూటర్ దగ్గరికి నడుస్తూ పిల్లలిద్దరూ అన్నారు.

"ఆ వద్దాం గాని ఏదీ అమ్మకు పాక్ చేయించిన పార్సిల్ ఈ బ్యాగ్‌లో పడేయండి. ఇద్దరూ సరిగ్గా కూచోండి" అంటూ స్టార్ట్ చేశాడు.

తలుపులు తెరిచున్నాయి. సునీత అలసటగా పడుకునుంది. ఏదో అనబోయి సునీతా "నీక్కూడా పట్టుకొచ్చాను లేచి తినెయ్యి" అన్నాడు శాంతంగా.

ఆమె కళ్ళు తెరవకుండానే అయిష్టంగా పక్కకు పత్తిగిలి "అలాగే" అంది ముభావంగా.

"ఏమిటంత సేపున్నావ్!"

ఆమె సమాధానం చెప్పలేదు వెంటనే కాస్సేపాగాక లేచి బాత్‌రూంలోకి వెళ్ళింది.


రెండవ రోజు అదే తంతు.

మూడవ .రోజూ అంతే.

"సునీతా నీతో పిల్లలతో మనసారా గడపాలని నేను ఏం ప్రోగ్రాంస్ తగిలించుకోకుండా ఉన్నాను. కాని నువ్వేమిటో తమాషాగా ప్రవర్తిస్తున్నావ్"

"అంటే" ఆశ్చర్యంగా చూసింది.

"అసలు నేనుగానీ, పిల్లలు గానీ నీ దృష్టిలో



లేనట్లే ప్రవర్తిస్తున్నావ్. టయిమ్‌కి రాకపోతే ఈ పిల్లలు బిక్కుబిక్కుమంటూ..."

"నేనేం చెయ్యగలను?"

"తల్లివి నీకు బాధ్యత లేదా?"

"ఈ బాధ్యతల బరువు పదేళ్ళకి పైగా లాగాను. నీ కోసం, పిల్లల కోసం యంత్రంలా మారి బయట ప్రపంచం ఏమిటో తెలియకుండా ఉండటం ఇంక నాకు సాధ్యం కావడం లేదు.

ఆమెకు కోపం వచ్చినప్పుడు ఏకవచన ప్రయోగం చేస్తుంది. రమేష్ కూడా మీరు అని పిలువ్ అని గట్టిగా నొక్కి చెప్పలేదు గానీ అందరి ముందూ మీరూ అని పిలిస్తేనే బావుంటుంది అనుకుంటాడు. చాలా విషయాల్లో కాంప్రమైజ్ అయిన సునీత ఈ పిలుపులదేముందిలే అన్నట్లు ఎలా వీలయితే అలా పిలవడం నేర్చుకుంది.


సునీత రీజనింగ్ ముందు తను తలవంచాల్సిందే తప్పదు. కాని ఈ ఆధునిక స్త్రీ ఆలోచనా విధానాల వల్ల సిద్ధాంతాల వల్ల సున్నితమైన ప్రేమానురాగాలు దెబ్బతింటాయి అని చాలా మంది ఆధునిక పురుషుల్లాగానే రమేష్ అనుకుంటుంటాడు.

"ఇంతకీ తమరికి రోజూ ఎనిమిదింటి వరకూ తీరిక లేనంత వ్యాపకాలేమిటో సెలవిస్తారా?" వ్యంగ్యంగా అన్నాడు.



## శ్రీకృష్ణ నిధి

నవరసాలు ఆయనే
నవ మౌక్తికం ఆయనదే
నవరత్నాలు ఆయనే
ఎలాగూ అంటే-
ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు
తిద్దరాని మహిమల దేవకి సుతుడు
అంత నింత గొల్లెతల అరచేతి మాణికము
పంతమాడే కంసుని పాలి వజ్రము
కాంతుల మూడులో కాలగరుడ పచ్చపూస
చెంతల మాలో నున్న చిన్ని కృష్ణుడు
రతికేలి రుక్మిణికి రంగు మోవి పగడము
మితి గోవర్ధనపు గోమేధికము
సతమై శంఖ చక్రాల సందుల వైడూర్యము
గతియై మమ్ము గాచేటి కమలాక్షుడు
కాళింగు తలలపై గప్పిన పుష్యరాగము
యేలేటి శ్రీ వేంకటాద్రి యింద్రనీలము
పాల జలధిలోన బాయని దివ్యరత్నము
బాలుని వలె దిరిగీ బద్మనాభుడు.



"మా యూనియన్‌లో లేడీస్ వింగ్‌లో కల్చరల్ ప్రోగ్రాంస్ ఉంటాయి. నన్నే డ్రామా డైరెక్టు చేయమని చాలా రిక్వెస్టు చేశారు" నిర్లిప్తంగా అంది.

"చేస్తున్నావా మరి?"

"ఒప్పుకోక తప్పలేదు. పూర్వాశ్రమంలో ఈ డ్రామాలు కల్చరల్ యాక్టివిటీస్‌లో నేను చాలా ముందుండే దాన్నని వాళ్ళందరికీ తెల్సు. నువ్వు మర్చిపోయినా"

"వెరీగుడ్" తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో. ఎన్ని రోజులుంటాయి మీ రిహార్సల్స్?

"డిసెంబర్ ఇరవయ్యొనిమ్మిది వరకూ."

"అంటే నెలపైగా"

"అవును"

నాలుగు రోజులు గడిచాయి. పిల్లల హోంవర్క్సు వంట చేయడం చాలా కష్టంగా ఉన్నాయి రమేష్‌కి. ఎంతో పని కనిపిస్తూనే ఉంది. ఆరిన బట్టలు మడతేయడం ఇల్లు ఎప్పటికప్పుడు నీట్‌గా సర్దడం, మధ్య మధ్య వచ్చేపోయే అతిథుల్ని రిసీవ్ చేసుకోవడం పిల్లలకు స్నానాలు చేయించడం ఇవన్నీ సునీత ప్రతిరోజూ ఆఫీసునుంచి రాగానే ఎలా గబగబా చేయగలిగేదో రమేష్‌కు అర్థమయ్యేది గాదు. చిల్లరమల్లర పనులు చాలా ఉన్నాయింకా. అసలెంతకీ పని తెములదు. ఏదో పని కన్పిస్తూనే ఉంటుంది. లేదా పిల్లల అల్లరి.

"అయిదవ రోజున ఇంక సాధ్యం గాక "శనీ ఆదివారాల మధ్య రిహార్సల్స్ అంటే అర్థముంది గాని రోజూ ఏమిటి!" అన్నాడు విసురుగా.

"వాళ్ళలా నిర్ణయించారు పెద్ద డ్రామా అది" ఇల్లంతా పరీక్షగా చూస్తూ అంది.

ఆ చూపులకి ఒళ్ళు మండి "ఇల్లెలా ఉంటుందో చూస్తున్నావుగా" అన్నాడు కసిగా.

"నాకంత టయిమేది? నేనసలు ఏదీ గమనించడం లేదు. చీర మార్చుకోడానికి లోపలికెళ్ళింది. అప్పుడే రిహార్సల్స్‌నుంచి వచ్చింది.

కనీసం మర్యాదకయినా ఒక్కసారి మా రిహార్సల్ చూడడానికి రండీ అనిపిలవలేదు. చాలా అహంకారం సునీతకి. రమేష్‌కి ఆమె పద్ధతీ, మాటలూ ఒంటికి కారం రాసుకున్నట్లుగా అనిపిస్తున్నాయి. ఎందుకింత ధీమా ఈవిడకి?

"నెక్స్ట్‌వీక్ పిల్లల యూనిట్ టెస్ట్సు ఉన్నాయి. ఇదివరకి నన్ను తెగ ఆడిపోసుకునేదానివి" అక్కసుగా అన్నాడు జడ విప్పుకుంటున్న సునీతతో.

"నిజమే ఇవన్నీ వర్జించుకుని నా కెరియర్‌ని..."

"ఏం మాటాడుతున్నావ్! నీ పిల్లల గురించి నువ్వు పట్టించుకోవడం వాళ్ళ మార్కుల గురించి కృషి చేయడం అసహజమైన విషయాలా? నీ కెరియర్‌కీ, పిల్లల పెంపకానికీ ముడిపెడతావా?" అటూ ఇటూ పచార్లు చేస్తూ తీవ్రంగా అన్నాడు.

ఆమె చాలా అమానుషంగా మాటాడుతుందని అనిపిస్తోంది.

"మరి నేనొక్కదాన్ని మాత్రమే ఈ బండి లాగాలా? కేవలం పిల్లల గురించి విపరీతంగా స్పందించే, నిన్ను నిందించేదాన్ని. అసలు మన అభిరుచులు ఉన్నతమైనవే మనిద్దరం కలసి ఆదర్శంగా బ్రతగ్గలమనే ఈ పెళ్ళి చేసుకున్నాం. కాని పెళ్ళి తరువాత జీవితంలో చాలా కొత్త సమస్యలొచ్చిపడ్డాయి. పదేళ్ళు నిరాసక్తంగా గడచిపోయాయి. జీవితంలో పదేళ్ళంటే ఎంత విలువైన కాలం?

"అసలేవిటి సునీతా నీ బాధ?" విచిత్రంగా చూశాడు.

"నిజమే ఇన్నేళ్ళూ నాకీ బాధేమిటో నాకీ ఒంటరితనం ఎందుకో అర్థమే కాలేదు. అందుకే సరయిన అవగాహన లేక మిమ్మల్ని నిందించేదాన్ని. ఇప్పుడు తెల్సింది నాదెంత అజ్ఞానమో?

రమేష్ కోపం అవధులు దాటుతోంది. అయినా తమాయించుకుని కుతూహలంగా ఆమె వైపు చూశాడు.

"ఆడదానికయినా, మగవాడికయినా ఎవరి ప్రపంచం వాళ్ళకుండాలి. ఎవరి కిష్టమైన వ్యాపకాలు వాళ్ళకుండాలి. అందుకోసం ఎన్నో పణంగా పెట్టాల్సి వచ్చినా సరే. భర్తా... ఇల్లూ....పిల్లలూ ఇదే ప్రపంచం అనుకుంటూ సెంటిమెంటల్‌గా తయారవడం ఎంత అవివేకమో? ఏవో మమకారాలు పెంచుకుని ఎదుటి వాళ్ళనుంచి ఆశించినవి రావడం లేదని వాపోవడం ఎంత అర్థరహితమో.... చాలా బాగా అనుభవమయింది. అందుకే... ఆ భ్రమల నుంచి బయటపడడం కోసమే..."

"సునీతా ఏమయింది నీకు? ఏంటమ్మా నీ బాధ చెప్పరా?" ఏడుస్తున్న భార్యను గభాల్న అక్కున చేర్చుకుని లాలించాడు. సునీతకా ఓదార్పు హాయిగా అనిపించలేదు. బాధ్యతలనీ, భారాన్నీ మర్చిపోయిన వ్యక్తిని బేలతనంతో అర్థించి" ఓదార్పు పొందడం ఆత్మాభిమానానికి గొడ్డలిపెట్టు...ఛా! ఛా!

"చూడు రమేష్ సంసారం వల్ల కళల్ని అభివృద్ధి చేసికోలేకపోయిన స్త్రీలంటే నీకెంతో సానుభూతి గదూ?"

"కళ విలువ తెలిసిన ఏ కళాకారుడయినా అంతే మరి"

"మంజుల కజిన్ మా ఆఫీసే తెల్సుగా. ఆమె పాటలంటే ఎంత ఆరాధన నీకు? కాని అతను మంజులతో సహకరించకుండా చాలా హింసిస్తున్నట్లుగా తెల్సింది నాకీ మధ్యన."

"మూర్ఖుడు".

ఒక్క క్షణం అతని మొహం లోకి నిదానంగా చూసి జాలిగా నవ్వింది. "లేదు అతను మూర్ఖుడు కాదు. ఓ భర్త! ఇంకా ముసుగు తీయని పురుషాధిక్యతతో, చాలామంది కన్నా మనం మంచి వాళ్ళమే అనే స్వోత్కర్ష. బ్రతుకుతున్న ఆధునిక మానవుడు. ఓ కళాకారుడిగా ఎంతో సున్నితంగా,

అర్థంగా ఆలోచించే వ్యక్తి ఓ స్నేహితుడిగా ఒక స్త్రీకి ఎంతో స్ఫూర్తి నిచ్చే పురుషుడూ, భర్తగా అవతారం ఎత్తగానే సంసారపు సమస్యలని భరించలేక, పరిష్కరించుకోలేక అవకాశవాదిగా పలాయనం చేస్తున్నాడు. తను మాత్రమే స్వార్థంగా బయట ప్రపంచంలో గుర్తింపు పొందాలని చూస్తున్నాడు. మరి ఏ కళారంగా న్నయినా స్త్రీలు లేకుండా ఊహించగలరా?

"చాలా ఘోరంగా మాటాడుతున్నావు. నీ స్వేచ్ఛకి ఎవ్వు డయినా అడ్డొచ్చానా?" తడుముకుంటూ బలహీనంగా అన్నాడు.

"అస లీ వివాహ వ్యవస్థలోనే స్త్రీ స్వేచ్ఛను హరించ జేసే సూత్ర లున్నాయి. గృహిణిగా స్థిరపడమంటూనే ఎన్నెన్నో ధర్మాలతో సంకెళ్ళు వేస్తున్నారు. నిజంగా నాది స్వేచ్ఛే అయితే నాలుగు రోజులు బయటకు తిరిగినందుకే ఇంతలోనే తబ్బిబ్బయి చిందులేయవు. మీలా ఆలోచించగలిగి, మీలా సంపాదించగలిగి, మీలా మేధావితనం పెంచుకోగలిగిన నవీన స్త్రీ మీ అందరికీ వెగటు కలిగించే పంటింటి సామ్రాజ్యంలో, పిల్లల చాకిరీతో తన టాలెంట్స్‌కి జీవితాంతం సమాధి కట్టేసి ఎలా బ్రతగ్గలదు!" ఆవేదనగా చూస్తూ ప్రశ్నించింది.

ఆమె మాటల్లో న్యాయం అతన్ని చిత్రంగా బాధిస్తోంది. అంతరాత్మ మరీ హెచ్చరిస్తుండటంతో ఏదో అనబోయి ఆగిపోయాడు. బాగా ఆలోచించి చూస్తే సునీత మాటలు అబద్ధాలు గాని అతిశయోక్తులు గాని కా వనిపించింది. స్త్రీ ఆలోచనా పరిధి రోజు రోజుకీ విస్తృతమవుతున్న ఈ రోజుల్లో త నేమిటా? అనే ప్రశ్న అష్టావధానం చేస్తున్న స్త్రీలలో రాకుండా ఎలా ఇంటుంది. శాస్త్రీ-కూస్తో సంస్కారం, జ్ఞానం ఉన్న తన లాంటి వా ళ్ళయినా సహృదయంతో ఆలోచించి పరిష్కరించుకోపోతే ఈ అసంతృప్తి జ్వాలలు కాపురాలని కాల్చిపారేయవూ?

ఆ మూగ వేదనతో, ఆ నిశ్శబ్దంలో దూరంగా వినిపిస్తున్న చర్చి గంటలు ప్రశ్నిస్తున్నట్టుగా మోగుతున్నాయి.

రమేష్ తడికళ్ళతో ఆలోచిస్తూనే ఉన్నాడు. ●

## మోహన వంశి



ఆపాట మధురమైన శ్రీకృష్ణుని వేణు గానానికి రాళ్ళు కరిగాయి. చెట్లు కొత్తగా చిగురించాయి. ఈ భువిలో, ఆ దివిలో ఉన్నవా రందరూ సాక్ష్యి పాలి పోయారు. ఆ ఆనంద పారవశ్యాన్ని పోతన్న ఇట్లా చెప్పారు.

గిరు లిల్ల జలము లయ్యె  
చరు లిల్లను ఇల్లపించె ధరణి గగన భూ  
చరు లిల్లను జొక్కిరి హరి  
మురళి రవామృతము సోక ముద్దియకంటే!

ఆ పాటే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి నోట ఇట్లా పాడించింది:

చిరుత తొలకరి వానగా, చిన్ని సొనగ  
పొంగి పొరలెడు కాల్వగా నిండి కెరలు  
కదలిగా పిల్లగ్రోవిని విడలు ఎంత  
తీయదనములు లీనమైపోయె నెదర  
నరుపు నరువున నొప్పు నెదతో  
నరుపు లిత్తితి మరచి నేనే  
మరచి సర్వము నన్ను నేనే  
మరచి నదీ రేయిన్

(దేవులపల్లి కృష్ణశాస్త్రి)

పిల్లగ్రోవి నల్లన ఊది చల్లగా ఎదలు దొంగలించే ఆ మోహనాకారుడి పెదవులను లీలాశుకుల వా రిట్లా వర్ణిస్తారు.

హస్తన్యస్త పాదమ్, అవతంసి బర్హి బర్హం  
పాదిక్షిత్తాసన నివేశిత వేణు రన్ధ్రమ్

-కుడి పాదం ఎడమకు, ఎడమ పాదం కుడివైపు ఉంచి నిలబడి, నెమలి పురిని శిరోభూషణంగా ధరించి, కన్న ఓరగా వాల్చిన మోహానికి ఆనించిన వేణువును గలవాడు.

## ఆశ పెట్టుకోకండి

సుఖ సంసారానికి యవ్వన గుళికలు లాంటి ప్రకటనలు చూసి... రతిలో ఎక్కువ సేపు పాల్గొనాలనే ఉద్దేశంతో చాలామంది ఆ మందులు వాడుతూ ఉంటారు. కానీ... నిజానికి అవన్నీ మనిషికి హాని చేసే విష పదార్థాలు అని చాలామందికి తెలీదు! గంజాయి.. పేడ పురుగులు.. మత్తు పదార్థాల నుంచి తయారయ్యే ఈ మందుల వల్ల క్షణిక సుఖం లభించినా.. మూత్రకోశవ్యాధులు, మతిభ్రమణం..నపుంసకత్వం లభించే ప్రమాదం ఉంది! నిజానికి ఇవన్నీ బూటకపు ప్రకటనలు. రతికి కావలసింది... ఆరోగ్యం... మానసికధైర్యం.

-రేఖ

## మనిషికి ఆయుష్షు

ద్వాపర యుగంలో మనిషి ఆయుష్షు నూటి పాతిక సంవత్సరాలుట! అంటే... అరవయ్యేళ్ళు వస్తే.. నడి వయస్సు వచ్చినట్టు. రానురాను మనిషి ఆయువు తగ్గుతూ వచ్చిందంటారు మన పెద్దవాళ్ళు.

అయితే ఒక అమెరికన్ డాక్టర్ డూబ్లిన్ తన పరిశోధన గ్రంధంలో రాశారు- పాతకాలంలో మనిషి వయసు 18 సంవత్సరాలే! రోమన్ సామ్రాజ్యకాలంలో 22 ఏళ్ళు.. జార్జివాషింగ్‌టన్ కాలంలో 33 ఏళ్ళు... అబ్రహాంలింకన్ కాలంలో 34 ఏళ్ళు...!




1900 సంవత్సరం వచ్చాక మనిషి నగటు వయసు 50 ఏళ్లకు పెరిగింది. 1956 సంవత్సరంలో 69 సంవత్సరాలు 1976 వచ్చేసరికి అమెరికాలో నగటు వయసు 70 సంవత్సరాలు అయింది. ఇప్పుడు ఇంకా పెరిగింది.

అయితే-ఇండియాలో మాత్రం మనిషి నగటు వయసు తగ్గుతూ వస్తోంది. కారణం-దురలవాట్లు.. రకరకాల రోగాలు.. కల్తీలు... వాతావరణ కాలుష్యం... మందులు... మందుల రియాక్షన్లు!

కానీ, పిల్లలలో రోగాలు తగ్గుతున్నాయి. ఎందుకంటే... మశూచి... పోలియో... కోరింత.. ఇవన్నీ రాకుండా ముందే జాగ్రత్త పడుతున్నారు కాబట్టి! హిమాలయాల ప్రాంతాలలో ఉండే కొందరు నిండా నూరేళ్ళు బ్రతుకుతున్నారట! అందుకు కారణం.. కల్తీ లేని గాలీ... నీరు లభించడం అయిఉండాలి.

## లాగవద్దండి!

చాలా మంది మనలో మాట్లాడుతూ ముక్కుతో వున్న వెంట్రుకలను టిక్కుమని లాగుతూ ఉంటారు. అది చాలా దురలవాటు. మనిషి ముక్కు రంధ్రాలలో రెండు వరసల వెంట్రుకలు ఉంటాయి. మనం పీల్చేగాలిలోని దుమ్ముని అవి పడ కడతాయి. ముక్కులో వెంట్రుకలులాగితే.. మొదళ్ళల్లో పుండుపడే అవకాశం ఉంది. పైగా - దీనివల్ల తలనొప్పి వస్తుంది. ముక్కులో వెంట్రుకలు బయటకు వస్తే... కత్తిరించండి. కానీ, లాగవద్దు.

మధ